# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 30 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 63 పేజీలు 08 వెల : 6/-


# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

**63.11 అడుగుల ఎత్తులో 7వేల టన్నుల పూలతో ఏర్పాటు**

**సరూర్‌నగర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు**

**పాల్గొన్న మంత్రులు జూపల్లి, సీతక్క, మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం అందుకు వేదికగా నిలిచింది. సోమవారం నిర్వహించిన అతిపెద్ద బతుకమ్మ వేడుకలో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. 11 ఫీట్ల వెడల్పు, 63.11 ఫీట్ల ఎత్తు, 7 వేల టన్నుల పూల అలంకరణతో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మకు మొదటి గిన్నిస్ వరల్డ్ రికార్డు దక్కింది. అలాగే ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడినందుకు రెండో గిన్నిస్ బుక్ రికార్డు దక్కింది. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లీ నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు.




# యాదాద్రి రైతు బజార్ సూపరింటెండెంట్‌పై దాడి

బోయిన్ పల్లి కూరగాయల రేట్లను భువనగిరి రైతు బజార్లో రాస్తుండగా పరుష పదజాలంతో దాడి

8లో..

# మోగిన ‘స్థానిక’ ఎన్నికల నగారా

- రెండు విడతల్లో నిర్వహణ
- మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచి ఎన్నికలు
- అక్టోబర్ 9 నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ ఎనిమిదో తేదీతో ముగియనున్న ఎన్నికల ప్రక్రియ
- తెలంగాణలో రూరల్ ఓటర్ల సంఖ్య 1,67,03,168
- సుప్రీం కోర్టు ఆదేశాలతో 14 ఎంపీటీసీలకు, 27 జీపీలకు ఎన్నికల్లేవు
- రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని ప్రకటించారు. ఆ తర్వాత వెంటనే మూడు దశల్లో సర్పంచి ఎన్నికలు నిర్వహి స్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళు న్నామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి తొలి విడత ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ తొమ్మిదో తేదీన ప్రారంభమై నవంబర్ 11వ తేదీన ముగుస్తుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 13.10.25న ప్రారంభమై 11.11.25న పూర్తవు తుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. తొలివిడత ఎన్నికల ప్రక్రియ 17.10.25న ప్రారంభమై 31.10.25న పూర్తవుతుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 21.10.25న మొదలై 04.11.25న పూర్తవుతుందనీ, మూడో విడత ప్రక్రియ 25.10.25న ప్రారంభమై 08.11.25న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జీపీ ఎన్నికలకు 15,522 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 15,302 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కో దశ ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన డేటా తమకు అందజేశారని తెలిపారు. దానికి సంబంధించిన గెజిట్‌లు కూడా విడుదల చేశారని చెప్పారు. ఈసీఐ నుంచి ఎలక్ట్రోరల్ జాబితాను తెప్పించుకుని పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ఈ నెల పదో తేదీ నాటికి ఫైనల్ చేశామని తెలిపారు. జులై 15 వరకు సవరించిన ఓటర్ల జాబితా డేటా ఆధారంగా మండలాల వారీగా ఎంపీడీఓలు, డీపీఓల ద్వారా ముసా యిదా డ్రాఫ్టులు విడుదల చేశారని తెలిపారు. వర్షాల సమయంలోనూ ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు ఎన్నికల అధికారులు కష్టపడ్డారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సహకరించాలనీ, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ప్రారంభించిన బాకీ కార్డు ఉద్యమంతో రేవంత్‌రెడ్డి సర్కారు భరతం పడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయహస్తం పేరిట కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారనున్నాయని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి బీఆర్ఎసలో చేరారు. గులాబీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తామిచ్చిన హామీలను ప్రజలు మరచిపోయారన్న భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, వారి అబద్ధపు హామీలను అందరికీ గుర్తు చేసేందుకే బాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఎన్నికలు ఏవైనా విజయం బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరవయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధిదీపాలు వెలగడంలేదని మండిపడ్డారు. కాగా, సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ ఎక్స్‌వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి మహిళల ప్రపంచకప్

బరిలో ఎనిమిది మేటి జట్లు

ఆరంభ మ్యాచ్‌లో భారత్, శ్రీలంక ఢీ



8లో..

# పంచాయతీ కార్యదర్శులకు రూ.104కోట్లు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల కోసం ఒకేసారి భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. పం చాయతీ కార్యదర్శుల బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం రూ.104 కోట్లు విడుదల చేసింది. దీంతో పం చాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయి. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీత క్క చొరవతో ఎప్పుడూ లేని విధంగా ఒకే విడతలో ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేసింది. ఈ నిధుల విడుదలతో పంచాయతీ కార్యదర్శులపై ఉన్న ఒత్తిడి తగ్గి ఊరట లభించింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ -పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి రూ.104 కోట్లు విడుదల చేశారని అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేయడం పంచాయతీ వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముగ్గురు పిల్లలుంటే అనర్హులే..!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి కూడా పోటీ చేసే అవకాశం ఇవ్వాలనే అభ్యర్థన గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. దీంతో ముగ్గురు పిల్లలున్న వారు ఎన్నికల్లో పోటీచేసే వీలు లేదన్నది స్పష్టమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల్లో ముగ్గురు పిల్లలున్నవారు పోటీచేయడానికి వీలులేదనే నిబంధనను తీసుకొచ్చింది. దీంతో మూడు దశాబ్దాలుగా ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి దూరంగా ఉండాల్సి వస్తున్నది. తాజాగా ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తేసింది. ముగ్గురు పిల్లలున్నవారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించింది. తెలంగాణలోనూ అదే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆశావాహులు ఆశించారు. ఈ విషయం మంత్రి సీతక్క కూడా హామీనిచ్చారు. కానీ, ముగ్గురు పిల్లలున్నవారు పోటీచేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు ఎక్కడా పొందుపర్చలేదు. దీంతో ఈసారి వారికి నిరాశే ఎదురైనట్టు అయింది.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 30-09-2025
2

## రాష్ట్ర మహాసభను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి ధన్యవాదాలు



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న అమాలి, దడువాయి, చాట, గుమస్తా, స్వీపర్, కార్మికుల రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజిలో ఘనంగా నిర్వహించడం జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర నలుమూలల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్మిక ప్రతినిధులు నిజామాబాద్ నుంచి వందలాదిమంది కార్మికులు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిధులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యుడు డాక్టర్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని, హాజరై కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ మహాసభలో కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రైతు పండించిన ధాన్యాన్ని నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని, లైసెన్స్ పొందిన కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికుల వయస్సును 58 సంవత్సరాల నుంచి 65 కు పెంచాలని తీర్మానాలు చేసిన అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

### రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం ఇదే

రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా వై. ఓమయ్య అధ్యక్షులుగా మునీశ్వర్,ప్రధాన కార్యదర్శిగా ఎస్. బాలరాజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నిజామాబాద్ కు చెందిన పరుశురాం, కార్యవర్గ, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ గౌడ్, బాలాంజనేయులు, శ్రీహరి, సుధాకర్ గౌడ్, అనసూయ, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆరోగ్యకరమైన జీవన విధానంతో గుండె వ్యాధికి చెక్

### ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. సందీప్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

మన జీవన విధానాన్ని ఆరోగ్యకరమైన జీవన విధానంగా మార్చుకుంటే గుండె వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ప్రముఖ గుండె వైద్యం నిపుణులు డాక్టర్ సందీప్ రావు సూచించారు. ప్రపంచ గుండె దినోత్సవం (వరల్డ్ హార్ట్ డే) సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యం లో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు రొటేరియన్ డాక్టర్ సందీప్ రావు వైద్య సలహాలు ఇచ్చారు. స్థానిక సత్యా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఈ ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు రొటేరియన్ డాక్టర్ సందీప్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యకరంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవన విధానం అవసరమని తెలియజేస్తూ ముఖ్యంగా హార్ట్ ఎటాక్ (గుండెపోటు) రావడానికి కారణం అధిక మానసిక ఒత్తిడి, నిద్రలేవి ం, శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువగా నూనె పదార్థాలు తినడం, బయట ఆహార పదార్థాలు తినడం, ధూమపానం,




డ్రగ్స్, మత్తు, మద్యం సేవించడం వల్ల గుండెపోటు రావడానికి ఆహస్కారం ఉంటుందన్నారు. మనిషికి కనీసం ఎనిమిది గంటలు నిద్ర అవసరమని, మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలని, శరీరానికి తగిన వ్యాయామం అవసరమని, పౌష్టికమైన మితమైన ఆహారంతో పాటు ప్రతి ఆరు నెలలకోసారి మధుమేహ పరీక్ష, రక్తపోటు పరీక్ష, కొలెస్ట్రాల్ పరీక్ష, శరీర బరువు పరీక్ష గుండె కొరకు 2డి ఎకో, తప్పకుండా చేయించుకోవాలని, ఒకవేళ అనుకోకుండా ఛాతిలో నొప్పి వస్తే, శరీరానికి చెమటలు వస్తుంటే వెంటనే గుండె వ్యాధి నిపుణులను సంప్రదించాలన్నారు. క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, సభ్యులు చంద్రశేఖర్, గిరీష్ కుమార్, గౌరీ శంకర్, ప్రిన్సిపల్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## "మహిషాసురుడనే రాక్షసున్ని వధించి విజయం పొందిన సందర్భమే విజయదశమి"

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసిన దుర్గాదేవి అతనిని వధించి విజయం పొందిన శుభ సందర్భమే విజయదశమి దసరా పండగ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ కొత్త గంజ్ లో నిర్వహించిన మహా అన్నదానం, పూజ కార్యక్రమాలకు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దుర్గా దేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయం పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో దసరా పండగ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. దుర్గ దేవి విజయానికి గుర్తుగా ప్రజలంతా దేవి నవరాత్రులను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తూ ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు. హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేవిదంగా ఇందూర్ నగరంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో బతుకమ్మకు, దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భవాని స్వాములకు ఎమ్మెల్యే స్వయంగా అన్నప్రాసదములు వడ్డించారు. ఈ కార్యక్రమంలో భవాని స్వాములు, భక్తులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,



మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల్ కిషోర్, సెక్రటరీ మల్లేష్, సళదారులు మాస్టర్ శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు

**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**



బోధన్ పట్టణం లోని చక్రేశ్వర శివాలయంలో సోమవారం మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు పూజలు నిర్వహించారు.శివాలయం లోని శివలింగానికి అభిషేకం నిర్వహించారు.గోశాలలో గోవుకు పూజలు చేశారు.అనంతరం సార్వజనిక్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మ వారి కి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శరత్ రెడ్డి,శ్రీ కాంత్, రాములు యాదవ్, పిట్ల సత్యం,గుండెడి రాములు,రుద్ర సత్యం,అల్లే రమేష్,దాము,బీర్కూర్ శంకర్,విష్ణువర్ధన్ రెడ్డి,దొడ్ల రవీందర్ రెడ్డి,సార్వజనిక్ అధ్యక్షులు నంద్యాల శ్యామ్,ప్రధాన కార్యదర్శి పవన్,కోశాధికారి సందీప్,కమిటీ సభ్యులు,గోశాల నిర్వాహకులు నేపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ., సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "పదవీ విరమణ చేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ కు సన్మానం"

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

కలెక్టరేట్ లో విధులు నిర్వర్తిస్తూ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్న పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ నసీరుద్దీన్ ను జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయనను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు, శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. నసీరుద్దీన్ అందించిన సేవలను కొనియాడారు.



## మొదటి దరఖాస్తు స్వీకరించిన శ్రీనివాసరావు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



2025 – 27 ఎక్సైజ్ పాలసీ కోసం సిరికొండ మండలం మైలారం గ్రామంలోని గెజిట్ ఎస్. ఎల్. నంబర్.%ఛ్గీదీ%091 కోసం గినిజుపల్లి ధన శ్రీనివాస్ రావు మొదటి దరఖాస్తును ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే. మల్లారెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు. నిజామాబాద్ జిల్లాలోని 102 వైన్స్ షాపులకు ఇది మొదటి దరఖాస్తు. ఈ దరఖాస్తును సుభాష్ నగర్లోని నిజామాబాద్ జిల్లా నిషేధ, ఎక్సైజ్ కార్యాలయంలో స్వీకరిస్తారు. ఏవైనా ప్రశ్నలు ఉంటే 8712658976, 83090 45846 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ఘనంగా అమ్మవారికి కుంకుమార్చన...

**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సార్వజనిక్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చక్రేశ్వర శివాలయంలో నెలకొల్పబడిన అమ్మవారి వద్ద మహిళలు సోమవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారు అందరిని చల్లంగా చూడాలని వేడుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ మంత్రోచరణల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సార్వజనిక్ కమిటీ అధ్యక్షులు నంద్యాల శ్యామ్ దంపతులు,ప్రధాన కార్యదర్శి రాజులదేవి పవన్ దంపతులు ,కోశాధికారి సందీప్,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

నాగులవంచ గ్రామంలోని గడివిదగ్గరఉన్నకనకదుర్గమ్మనందు8వరోజుచదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు. పురోహితుడు దాములూరి వెంకటేశ్వ రశర్మ, నాగేంద్రశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు .పీటలపై అంబటి సైదేశ్వరరావు, భద్రమ్మ దంపతులు కూర్చున్నారు. పూజ అనంతరం ప్రసాదాల పంపిణీ చేసినారు.



## ధర్మారం (బి) మాజీ సర్పంచ్ పిచ్చేశ్వర్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్**

డిచ్పల్లి మండలం ధర్మారం బి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈదర పిచేశ్వరావు వెన్నుముక విరగడంతో నిజామాబాద్ నగరంలోని మెడికెవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మెడికేవర్ హాస్పిటల్ కి వెళ్లి మాజీ సర్పంచ్ ఈదర పిచ్చేశ్వరావును పరామర్శించారు. డాక్టర్లతో అతని ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. పిచ్చేశ్వరరావు కు సంబంధించిన వెన్నెముక ఎక్స్ రే ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించిన తర్వాత సంబంధిత డాక్టర్లతో చర్చించారు. అవసరమైతే ఆపరేషన్ కు డాక్టర్లు అందరూ చర్చించి నిర్ణయం తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు విచ్చేస్వరరావు కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సాయి రెడ్డి, వాసు బాబు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సారంగాపూర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

సారంగాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో మహిళలు గ్రామంలోని సదుల బతుకమ్మ డప్పు సప్పులతో వాడవాడ నుంచి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో బతుకమ్మ ఆడారు. అక్కడ నుంచి సారంగాపూర్ గవర్నమెంట్ స్కూల్లో పెద్ద ఎత్తున గ్రామ మహిళలు పిల్లలు కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకొని నిజాం సాగర్ కెనాల్ లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చుకొని ప్రసాదాలు పంచుకున్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# 'అట్టహాసంగా నునుగొండ శ్యామల మెమోరియల్ అంతర్ జిల్లా కబడ్డీ టోర్ని'

### హైదరాబాద్ - 2, భద్రాద్రి కొత్తగూడెం జట్లకు స్టేట్ చాంపియన్షిప్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "నునుగొండ శ్యామల మెమోరియల్, 35వ అంతర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. ముప్కాల్ మండల్ లోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 25 నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు నునుగొండ శ్యామల మెమోరియల్ 35వ అంతర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సంఘ అధ్యక్షుడు ఏ. లింగయ్య, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో బాలుర విభాగంలో హైదరాబాద్ - 2 జట్టు, బాలికల విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జట్లు ఛాంపియన్షిప్ ట్రోఫీలను చేసుకున్నాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ప్రముఖ ప్రజా ప్రతినిధులు అతిథులు అన్వేష్ రెడ్డి, పల్లె గంగారెడ్డి,



ముత్యాల సునీల్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి యం. మహేందర్ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్తన్, భూదేవ్ ఇండోర్ స్టేడియం చైర్మన్ నునుగొండ అంజయ్య, ముస్కు భూమేశ్వర్, మోతె గంగారెడ్డి, ముస్కు మోహన్ పాల్గొన్నారు. విద్యార్థులలోని క్రీడా నైపుణ్యతలను వెలికితీయడానికి ఇది ఒక మంచి వేదిక అని వ్యాఖ్యానించారు. అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేదిక కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం చాలా హర్షణీయం అని చెప్పారు. ఈ పోటీల్లో బాలురు విభాగంలో హైదరాబాద్ - 2 విజేతగా నిలిచి ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో మేడ్చల్, తృతీయ స్థానంలో వికారాబాద్ జట్లు గెలుచుకున్నాయి. అదేవిధంగా బాలికల విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జట్టు ఛాంపియన్షిప్ ట్రోఫీని సొంతం చేసుకోగా ద్వితీయ స్థానం నల్గొండ, తృతీయ స్థానంలో నిజామాబాద్, రంగారెడ్డి జట్లను జాయింట్ విన్నర్స్ గా ప్రకటించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ జైడి రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, పాల్గొన్నారు.



# నారాయణ చిత్రపటానికి మంకెన నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

బోనకల్లు మండలం బిఆర్ఎస్ పార్టీరైతు సంఘం కన్వీనర్ వేమూరి ప్రసాద్,తండ్రివేమూరి నారాయణ దశదినకర్మకు హాజరైన చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు,రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్,చింతకాని మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మండల రైతు నాయకులు గడ్డం శ్రీను తదితరులు హాజరైనారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన బసవపురం లక్ష్మీ నరసయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బసవపురం లక్ష్మీనరసయ్య బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామ్ చందర్రావు సమక్షంలో లక్ష్మీ నరసయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు లక్ష్మీ నరసయ్యకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో పార్టీ రాష్ట్ర విభాగానికి అధ్యక్షుడిని చేసినందుకుగాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# మద్యం దుకాణాల కోసం రెండు దరఖాస్తులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కొత్తగా చేపట్టనున్న మద్యం పాలసీ కి సంబంధించిన 2025 - 27 సంవత్సరానికి మద్యం దుఖానలకు 2 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే. మల్లారెడ్డి తెలిపారు. ఇందులో నందిపేట్ కు చెందిన కోరిపల్లి రంజిత జి. ఎస్ ఎల్ నెంబర్. 030 నందిపేట వైన్స్ కి దరఖాస్తు వేశారన్నారు. అదేవిధంగా నందిపేట మండలంలోని ఆంధ్ర నగర్ కు జి. శ్రీనివాస్ రావు జి. ఎస్ ఎల్ నెంబర్. 091, మైలారం గ్రామం సిరికొండ మండలానికి చెందిన వైన్స్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి మాతృ వియోగం

### నేడు గూపన్ పల్లి వైకుంఠ దామంలో అంత్యక్రియలు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఎమ్మెల్యే మాతృ మూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. కాగా సోమవారంహొమధ్యాహ్నం మరణించారు. ఈ మేరకు రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మంగళవారం కంటేశ్వర్ బైపాస్ లోని అశోక టౌన్ షిప్ ఎమ్మెల్యే నివాసం నుంచి మొదలవుతాయని, గూపన్ పల్లి వైకుంఠ దామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభిమానులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గమనించాలని తెలిపారు.

# భక్తి శ్రద్దలతో ఘనంగా బతుకమ్మ పండగ...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ప్రకృతి ప్రకోపించినా,సంస్కృతీ సంప్రదాయాల పట్ల తెలంగాణ మహిళల నిబద్ధత చెక్కుచెదరదని ఎడపల్లి మండలంలో నిరూపితమైంది.ఎడపల్లి మండలంలోని పోచారం, బాపూనగర్, ఎమ్మెసిఫారం, జైతపూర్, వడ్డేపల్లి, ఏఆర్పీక్యాంపు, బ్రాహ్మణ్ పల్లి, దుబ్బాతండా, వంటి గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉదయం నుంచే కురుస్తున్న భారీ వర్షం బతుకమ్మ సంబరాలకు ఆటంకం కలిగించినప్పటికీ, మహిళలు తమ ఉత్సాహాన్ని అణువంత కూడా తగ్గించుకోలేదు. రంగు రంగుల పూలతో అత్యంత సుందరంగా, కళాత్మకంగా బతుకమ్మలను పేర్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానను లెక్క చేయకుండా,పెద్ద సంఖ్యలో మహిళలు తలపై బతుకమ్మలను ధరించి, భక్తిశ్రద్ధలతో హనుమాన్ ఆలయాల వద్దకు, దేవిమాత మండపాల వద్దకు తరలివెళ్లారు.వర్షం కారణంగా ఈ ఏడాది బతుకమ్మ ఆడేందుకు ఇబ్బంది ఎదురైనా, తమ ఆనవాయితీని కొనసాగిస్తూ మహిళలు వర్షపు చినుకుల మధ్యనే బతుకమ్మ ఆట ఆడారు. వారి ఉల్లాసం, సంకల్పం వర్షాన్ని సైతం లెక్క చేయలేదు. చివరకు, తమ ఆటపాటల అనంతరం ఆయా గ్రామాల శివారులోని చెరువులలో భక్తి పూర్వకంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలను కూడా జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 545 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 281 జీ.పీలలో, రెండవ విడతలో 264 జీ.పీలలో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. మొత్తం 5022 గ్రామ పంచాయతీ వార్డు స్థానాలకు గాను మొదటి దఫాలో 2510 వార్డులకు, రెండవ విడతలో 2512 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. అదేవిధంగా 31 జెడ్.పీ.టీ.సీ, 307 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన దృష్ట్యా పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో కట్టుదిట్టమైన నిఘాను కొనసాగిస్తామని అన్నారు.

### సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు

వీ.సీ అనంతరం కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నోడల్ అధికారులతో సమావేశం అయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను



ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ విధులు బాధ్యతతో కూడుకుని ఉన్నందున ఎంతో అప్రమత్తంగా పని చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఏవైనా సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించి ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలు ఒకేసారి జరుగుతున్న దృష్ట్యా, తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నిజామాబాద్ జిల్లా సెంటర్ నాందేవాడలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడారు. జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు దీపిక, కళ, స్వప్న, పద్మ, లావణ్య, లక్ష్మి, గంగమని, పాపవ్వ, సాయవ్వ, మీరాబాయి, బుధమ్మ, పోసాని, డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

### ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన..

### ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి దరఖాస్తులపై సమీక్ష...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపడుతున్న తీరును పరిశీలించి సూచనలు చేశారు. గడువు లోపు ఎస్.ఐ.ఆర్ పూర్తి చేయాలని అన్నారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీశారు. లబ్దిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. చేసుకునేలా చూడాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ముద్దు కృష్ణకు జెట్ కన్సల్టెన్సీ ఇన్నోవేషన్ టీచర్ 2025 అవార్డు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ముద్దు కృష్ణ హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే జెట్ జఠాధరా ఎడ్యుకేషనల్ టెక్నికల్ కన్సల్టెన్సీ వారు నిర్వహించిన తెలంగాణ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025 గెలుచుకున్నారు. అవార్డుతో పాటు రూ.5 వేలు నగదు బహుమతి, సర్టిఫికెట్ అందుకొనున్నారు. ఈ ఇన్నోవేటివ్ టీచర్ పోటీలో తెలంగాణ లోని దాదాపుగా 450 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీ మూడు అంచెలుగా నిర్వహించారు. మొదటగా ఉపాధ్యాయులు వారు పాల్గొన్న వివిధ సైన్స్ ఈవెంట్స్, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను విశ్లేషించారు. వారు పాల్గొన్న, నిర్వహిస్తున్న కార్యక్రమాల స్థాయి ఆధారంగా తరువాతి రౌండ్ కి అర్హత ఇచ్చారు. రెండవ రౌండ్ లో ఫిజికల్ సైన్స్ కి సంబంధించిన సబ్జెక్టు పై టెస్ట్ నిర్వహించారు. అందులో బాగా రాణించిన చివరి 80 మందికి మూడవ రౌండ్ కి అర్హత ఇచ్చారు. చివరి రౌండ్ ఆన్లైన్ మీటింగ్ లో 20 నిమిషాల క్లాస్ కృత్యాధారా భోధన ద్వారా బోధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జ్యూరీ సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎన్నిక చేసారు. వీటన్నింటినీ విశ్లేషించి తెలంగాణ ఇన్నోవేటివ్ ఉపాధ్యాయులను ఎన్నిక చేసి గెలుపొందిన వారి జాబితా ప్రకటించారు. ఈ కార్యక్రమం 2025 జనవరి నెల నుంచి ప్రారంభించి ఇప్పుడు పూర్తుచేశామని సంస్థ అధ్యక్షుడు అరుణోదయ్ తెలిపారు. ఇన్నోవేటివ్ టీచర్ అంటే వీరందరూ తరగతి గదిలో కొత్త రకమైన, వినూత్న కృత్యధారా భోధన గురించి పరీక్షించడం జరిగింది కాబట్టి ఈ అవార్డుకు ఆ నామకరణం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన మంచి ప్రతిభ కనభరచిన ముద్దుకృష్ణను దుబ్బా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

టైమ్స్ ఆఫ్ వార్త since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
మంగళవారం, 30-09-2025


# దేశంలో మనువాదాన్ని తిప్పి కొట్టాలి...

- రిజర్వేషన్లను పరిరక్షించాలి
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అమలు చేయాలి
- సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి దోహదపడాలి
- సమ సమాజ స్థాపనే కెవిపిఎస్ లక్ష్యం
- కుల వివక్షతను అంతమొందించేందుకు పనిచేయాలి...
- పల్లెల్లో విస్తృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి
- కెవిపిఎస్ మండల మహాసభలో నందిపాటి మనోహర్




**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

దేశంలో పేట్రేకపోతున్న మనువాదాన్ని కెవిపిఎస్ ఉద్యమాలతో తిప్పికొట్టి,సమ సమాజ స్థాపనే లక్ష్యంగా కేవీపీఎస్ పనిచేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు మండల పరిధిలోని జానకిపురం తేజ ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ నాలుగో మండల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ పల్లెల్లో కుల వివక్షతను అంతమొందించేందుకు కెవిపిఎస్ కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న రిజర్వేషన్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అంతే కాకుండా సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపి సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు ప్రతి ఒక్కరూ కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిత్యం కెవిపిఎస్ కార్యకర్తలు పని చేయాలన్నారు అంతేకాకుండా పల్లెల్లో గ్రామ సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి కెవిపిఎస్ నిర్మాణం బలోపేతం చేయాలన్నారు. అదే విధంగా అక్టోబర్ 2నుంచి 8వ తేది వరకు 28 వ కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. తొలుత కెవిపిఎస్ ఆధ్వర్యంలో తేజ ఫంక్షన్ హాల్ నుంచి జానకిపురం ప్రధాన సెంటర్ వరకు కెవిపిఎస్ ర్యాలీగా బయలుదేరి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు అనంతరం నూతన కెవిపిఎస్ మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా రామాపురం గ్రామానికి చెందిన గార్లపాటి రమేష్ , మండల కార్యదర్శిగా తూటికుంట్ల గ్రామానికి చెందిన నోముల పుల్లయ్యను వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ రైతు సంఘం నాయకులు కిలారి సురేష్ చింతలచెరువు కోటేశ్వరావు , బానోతు నరేష్, తాళ్లూరి బాబు, ఉప్పెర శీను, మంద సత్యానందం, ఆయా గ్రామాల కెవిపిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంజీరా బ్రిడ్జినీటి పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మంజీరా బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని సోమవారం నాడుపర్యవేక్షించిన మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. వారి వెంట నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండలంలోని నాగులవంచ గడివిదగ్గరసామూహికఅక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. కనక దుర్గమ్మ సరస్వతి దేవి అలంకరణలోఉండటంతోఅనేకమంది బాలురు, బాలికలు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోనకల్ మండల రెవెన్యూ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఉమ్మినేని కృష్ణ

### సానుకూలంగా స్పందించిన అనుదీప్ దురిశెట్టి



**టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం**

మండలంలో నెలకొన్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఉమ్మినేని కృష్ణ శుక్రవారం కలిసి వినతిపత్రం ద్వారా వివరించారు.మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ శ్రద్ధ చూపారు. వెంటనే స్పందించిన ఆయన సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రైవేటు ఎలక్ట్రిషన్ నాగరాజుకు కుటుంబానికి ఆర్థిక సహాయం

### కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన యూనియన్ సభ్యులు

**టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ**



ఇటీవల అన్నారం తండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గానుగపాడు గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మొగిలి పువ్వు నాగరాజు కుటుంబ సభ్యులను చంద్రుగొండ మండల ప్రైవేట్ యూనియన్ ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు నాగరాజు కుటుంబాన్ని సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.16100లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న వారికి తమ కమిటీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని అదేవిధంగా అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఆసిఫ్ గౌరవ సలహాదారులు వెంకటాచారి కాకటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## “పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సాంస్కృతి”

### జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సాంస్కృతి అని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు.నిజామాబాద్ లోని స్థానిక విజయలక్ష్మి గార్డెన్ హాల్ లో నిజామాబాదు, ఆర్మూర్, బోధన్ డివిజన్ పోలీసు సిబ్బంది, పోలీస్ కార్యాలయం సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది, హెూమ్ గార్డ్స్ సిబ్బంది, అలైడ్ బ్రాంచ్ ల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కుటుంబ సభ్యులతో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడడం, ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనందుకు ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సాంస్కృతికి చారిత్రక చిహ్నాం బతుకమ్మ అని, తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ప్రజలకు బతుకమ్మ, విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో ఆడుతూ ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి రంగరిస్తూ మానవహారంతో ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, అదనపు డిసిపి (ఏఆర్) రామచంద్రరావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు రాజ వెంకటరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## “టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు”



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా టిఎన్జీవో ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవోస్ కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ లోని వివిధ ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు అంత కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. అనంతరం ఐ డి ఓ సి ప్రాంగణంలో సంబంధిత జిల్లా అధికారుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలు.. జెండా దిమ్మేలు,విగ్రహాల మూసివేత..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నాగులవంఛ గ్రామంలో పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో కోడ్ ను పటిష్ఠంగా అమలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల జెండా దిమ్మెలను,ప్రముఖుల విగ్రహాలను మూసివేస్తున్నారు. హోర్డింగ్లను తొలగిస్తున్నారు. చింతకాని మండలం లో అధికారులు ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేశారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ఊపందుకొన్నది. గ్రామంలో ఎన్నికల కోడ్ పటిష్ఠ అమలుకు అన్ని పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు పంచాయతీ వారికి సహకరించవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, భహాటం ఫణిరాజు,కంభంపద్మ, మంద రాజ్కుమార్, తురకవెంకటేశ్వర్లు,బాషా సాహెబ్,పడిశాల. యశోద, ఓర్సు. పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఫిల్టర్ నీళ్ల కొరత...

### నల్లాలకు వస్తున్నాయి మురికి నీళ్లు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఫిల్టర్ నీళ్లకు అలవాటైన ప్రజలకు మళ్లీ చేదు నీళ్లు తాగాల్సిన పరిస్థితి వచ్చింది. ఇంట్లో ఉన్న కుళాయిలకు వస్తున్న నీరు చేదుగా ఉండడం వలన ప్రజలు నీళ్లను తాగలేకపోతున్నారని. సంబంధిత అధికారులు ప్రజా సమస్యల పైన గ్రహిస్తే బావుంటుందని ప్రజల టాక్నతోనే ప్రభుత్వ అధికారులకు నెలసరి జీతం వస్తుందని ప్రజలను పట్టించుకోవాల్సిన అధికారులు మాకేంటి అనే విధంగా వ్యవహరించకుండా ప్రజా సమస్యల పైన ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను తీర్చాలని నిత్యవసర జీవితంలో స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమని తాగడానికి వచ్చే నీళ్లు చేదుగా వస్తే ఎలా తాగాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల కలెక్టర్కు బారాస నాయకుల విజ్ఞాపన..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

కామారెడ్డి లోనీ కలెక్టర్ కార్యాలయంలో, బాన్సువాడ బిఆర్ఎస్ నాయకులు కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ని సోమవారం నాడు కలిసి, ఎంపీటీసీ, సర్పంచ్, రిజర్వేషన్ల గురించి చర్చించి వినతిపత్రాన్ని అందజేశారు. అంకోల్, బోర్లం క్యాంప్, బొర్లం గ్రామాల రిజర్వేషన్ల లో మార్పులు, చేర్పులు చేయాలని కోరారు. ఈ విషయంలో అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఈ ఫిర్యాదును రాష్ట్ర ఎన్నికల కమిషన్ కి పంపి, అతి త్వరలో న్యాయం జరిగేటట్లు చేసామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల బిఆర్ఎస్ కార్యదర్శి బోడ రామ్ చందర్, మన్నె అనిల్, మమ్మాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘం ఎన్నికల్లో నాగిరెడ్డి ప్యానెల్ ఘన విజయం

### శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి**

భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో డాక్టర్ పటోళ్ల నాగిరెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలను టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ... స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. “కాలనీలను గేటెడ్ కమ్యూనిటీలా అభివృద్ధి చేయాలి. ఇది పేరుకే సంక్షేమ సంఘం ఎన్నిక, కానీ టిఆర్ఎస్ పార్టీ రాజకీయరంగం తీసుకొచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా నాగిరెడ్డి ప్యానెల్ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం” అని అన్నారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి నగర్, బాలాజీ నగర్, ఇందిరాగాంధీ పురం ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ పటోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ... “భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా 19 ఏళ్లుగా సేవలందిస్తున్నాను. 9 మంది సభ్యులతో కూడిన ప్యానెల్‌తో టైగర్ గుర్తుపై పోటీ చేశాం. రాజకీయాలు ఉన్నా సేవాభావంతో ముందుకు వెళ్తాం. ప్రజా సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తాం” అని అన్నారు.

### ఎన్నికల ఫలితాలు

టైగర్ గుర్తు (పటోళ్ల నాగిరెడ్డి ప్యానెల్): 318 ఓట్లు, ఆటో గుర్తు (కే. బిక్షపతి ప్యానెల్):లిలి 274 ఓట్లు, లిమెజారిటీ: 44 ఓట్లు, ఈ సారి 90 శాతం వరకు రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. విజేత ప్యానెల్‌లో బి. నాగేశ్వరరావు, రాజు, పి. నరేష్, పి. శ్రీనివాస్, రాంబాబు, పెద్దబాబు, లలిత యాదవ్, కె. అపర్ణ, డేవిడ్ ఉన్నారు. మరో ప్యానెల్‌లో కే. బిక్షపతి, కె. రవీందర్, వెంకట్రావు, యశోద, శారద, చంద్రరెడ్డి, పవన్‌నాయుడు, పవన్‌కుమార్ రెడ్డి తదితరులు పోటీ చేశారు.





since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం, 30-09-2025




## దేవీ నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న జనసేన నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ - యువసేన యూత్ అభిలాష్ , ఇ.సాయి ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పండుగ సూర్య , సాయిరాం ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు గణేష్ ,శివ , హితేష్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు..

## సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో మాధవరం లక్ష్మీబాయి, రోజా దేవి రంగారావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి గ్రామంలోసద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మీబాయి, స్థానిక మహిళలతో కలసి పాల్గొన్న, కార్పోరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి...

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి బహుమతిగా ఇవ్వాలి**

**ఇబ్రహీంపట్నం ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర రవికుమార్**



**ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అధిక ఘన మెజార్టీతో గెలవబోతు న్నారన్నారు. కాంగ్రెస్ చేసినటువంటి అభివృద్ధి ని, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం, ఉచిత కరెంటు బిల్లు, సకాలంలో పెన్షన్ అందించే విధంగా కాంగ్రెస్ కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో తెలం గాణ రాష్ట్రమంతా ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, అభ్యర్థులంతా కాంగ్రెస్ పార్టీ చెందిన వారే ఉంటారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షాన ఉ ండి నిరంతరం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం ప్రజల సమస్య కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేస్తున్నట్లు జరిగిన అభివృద్ధిని ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ, కాంగ్రెస్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను జనాలలోకి తీసుకొనిపోయి ఓట్లు అడుగుతాం. తప్ప గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేస్తూ అప్పులు మిగిల్చింది తప్ప తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని తాండ్ర రవికుమార్ అన్నారు.

## అబద్ధాల కాంగ్రెస్‌కు కాలం చెల్లింది

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ లో జరిగిన టిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మోసపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అబద్ధాల కాంగ్రెస్ కు తగురీతిలో బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఉద్ఘాటించారు. ప్రజలు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఆవేధన చెందుతున్నారని చెప్పారు. అన్ని వర్గాలకు మేలు చేసిన కేసీఆర్‌ను కాదనుకుని కాంగ్రెస్‌ని నమ్మిన ప్రజలు తాము మోసపోయామని గ్రహించా రన్నారు. రైతులు , కూలీలు , మహిళలు , యువత , విద్యార్థులు , ఉద్యోగులు తమకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే పోలీసులతో నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు యేడాదిలో భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగులను నిలువునా వంచించారని విమర్శించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇంటింటికి వెళ్లి గుర్తు చేయవలసిన బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తలపై ఉందన్నారు. సమర్థులైన నాయకులను , పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే వారిని స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి , దండెం రాంరెడ్డి , ఆకుల యాదగిరి , పల్లె గోపాల్ గౌడ్ , బూడిద రాంరెడ్డి , చక్రవర్తి గౌడ్ , మాజీ ఎంపిపిలు కృపేష్ , రజితా రాజునాయక్ , మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేశ్ గౌడ్ , ఉపాధ్యక్షుడు పాచ్చ భాష, చిలుకల బుగ్గరాములు , కొత్త కిషన్ గౌడ్ , చీరాల రమేశ్ , మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య , అల్వాల్ వెంకట్ రెడ్డి , కళ్యాణ్ నాయక్ , బొక్క గౌతంరెడ్డి , ఈదమ్మల బలరాం నాయకులు పాల్గొన్నారు.

## సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ

**దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు -**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీ ర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మ వారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## వర్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వడ్ల డ్రై మిషన్ కొనుగోలు

**ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం : కులకర్ణి సురేష్ బాబా...**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



వర్ష కాలంలో రైతులు వరి కోసిన తరువాత వడ్లను ఎండబెట్టటానికి చాలాఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలుసుకొన్న పేదలపాటి పెన్నిధి పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఇకమీదట రైతులు ఇబ్బందులు పడకూడదని పచ్చి ధాన్యంను డ్రై చేయటానికి డ్రై మిషన్ ను ఏర్పాటు చేయాలనీ రూ.13 లక్షల 70 వేలతో డ్రై మిషన్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు చేయటం జరిగింది అని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్ బాబా అన్నారు. ఇది రైతుల ప్రభుత్వం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి రుజువు చేసారని అన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి కి, ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజుకి ధన్యవాదములు తెలిపి నకులకర్ణి సురేష్ బాబా వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ**

**మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచంలో ప్రకృతిని పూలను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని, మహిళలు పూలతో బతుకమ్మను అలంకరించి గుమ్మడి బొడ్డెమ్మ, పసుపు గౌరమ్మ కొలువుదీరగా బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆటలాడుతూ ఆడపిల్ల చేయడం కనువిందుగా ఉందని మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని తన సొంత గ్రామమైన తూర్పు గూడెం గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగలో భాగంగా తంగేడి పూలు. బంతి, చామంతి గులాబి పూల సమ్మేళనంతో మహిళలతో కలిసి, బతుకమ్మను పేర్చి, మహిళలకు ప్రత్యేకంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఇష్టపడే పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రమే, బతుకమ్మ పండుగ ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని అన్నారు.





## పెద్దమల్లారెడ్డిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ..

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్,మండలంలోని పెద్ద మల్లారెడ్డి లో సోమవారం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పలు రకాల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మలను ప్రధాన చౌరస్తాల వద్ద ఉంచి బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ఆదర్శంగా నిరుస్తుందని ఈ సందర్భంగా మహిళలు ఆకాంక్షించారు. బతుకమ్మ ఆటపాటల అనంతరం గ్రామ శివారులో గల చెరువులో బతుకమ్మలను మహిళలు నిమజ్జనం చేశారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలు..

**ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, బాలానగర్ పరిధిలోని ఏర్పాటుచేసిన పలు దుర్గామాత మండపాలను సందర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల తోపాటు, నాయకులు, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొనడం జరిగింది..



## పండర్ పూర్ మహా పాదయాత్ర స్వాముల పోస్టర్ ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



స్వయంభు సోమలింగేశ్వర ఆలయం వద్ద సోమలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పండల్పూర్ స్వాముల మహాపాదయాత్ర పోస్టర్ను రాములు మహారాజ్ స్వామి అధ్యక్షులు, నాందేవ్ మహారాజ్ స్వామి భజన సాంప్రదాయ పదం కమిటీ సభ్యులు సోమవారం నాడు సోమవారం నాడుఆవిష్కరణ చేశారు. వచ్చే నెల 17వ తారీకు నుంచి సోమలింగేశ్వర ఆలయం నుంచి పండర్పూర్ స్వాములుమహాపాదయాత్రగా బయలుదేరివెళ్తారనితెలిపారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ పేట్ మాజీ సర్పంచ్ శ్రావణ్కుమార్, బోర్లం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వారెడ్డి, బీర్పూర్ మాజీ ఎంపీపీ నారా గౌడ్, దుర్కి మాజీ సర్పంచ్ మోహన్, బాన్సువాడ మండల నాయకులు గోపనపల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్య చిన్న సాయిలు,మన్నే రమేష్, కాపర్తి భరత్ వండర్ఫుల్ మహా పాదయాత్ర స్వాములు కబీర్మహారాజ్, భూమయ్యమహారాజ్,కిష్టయ్య,మహారాజ్, మంద సాయిలు మారాజ్, విట్టల్ మారాజ్, కిషోర్ మహారాజ్, పండరి మహారాజ్, భాస్కర్ మహారాజ్, అంబయ్య మహారాజ్ సుదర్శన్ మహారాజ్, గంగాధర్ మారాజ్, పాల్గొన్నారు.

## బతుకమ్మ ఎత్తుకున్న గ్రంథాల సంస్థ చైర్మన్




**టైమ్స్ ఆఫ్ వార్త-బీక్కనూర్**

బిక్కనూర్ మండలం రామేశ్వరపల్లి లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన సతీమణి శ్యామల తో కలిసి బతుకమ్మ ను ఎత్తుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ లో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు...



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
30-09-2025



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-**
తెలంగాణ ఆడపడచులకు ప్రీతి పాత్రమైన పండుగ బతుకమ్మ పండుగ, తొమ్మిది రోజుల పాటే జరిగే వేడుకల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆడబిడ్డలు బతుకమ్మలు పేర్చడానికి రకరకాల పూలు తెచ్చి,భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.దీంతో జిల్లాలోని పట్టణాలు,మండలాలలోని వాడవాడలు పండుగ కళను సంతరించుకున్నాయి.బతుకమ్మల నిమజ్జనం కొరకు సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను, బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ, సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు బతుకమ్మల ఘాట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు.పోలీస్ శాఖ అద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.బతుకమ్మ పూల దుకాణాలతో పట్టణం సందడిగా మారింది. మరో వైపు విజయదశమి సందర్భంగా వ్యాపార సముదాయాలు, వస్త్ర దుకాణాల్లో సందడిగా కనిపిస్తున్నాయి.

### ఆఖరి రోజుకే ప్రాధాన్యం..

బతుకమ్మ పండుగలో ఆఖరి తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విజయదశమి(దసరా) పండుగ కంటే సద్దుల బతుకమ్మకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.మహిళలు నిండు మనసారా గౌరమ్మను ఆరాధిస్తారు.మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడిపాడతారు.బతుకమ్మ వేడుకలు మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమవుతుంది.ఎంగిలి పూల బతుకమ్మ,అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ,అట్ల బతుకమ్మ , అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నవ ముద్దల బతుకమ్మ,సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజులు మహిళలు వివిధ రకాల రూపాలలో, పూలతో,నైవేద్యాలతో బతుకమ్మను కొలుస్తారు.

### వాకిలిలో సందడి....

సోమవారం సాయంత్రం ఆడబిడ్డలు నూతన వస్త్రాలు, ఆభరణాలు ధరించి,చూడచక్కగా అలకరించుకొని, బతుకమ్మను వాకిలిలో పెట్టి,చుట్టుపక్కన మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడారు.దీంతో పట్టణం,మండలం అంతా జానపద గీతాలతో మార్మోగింది. చీకటి పడుతుందనగా బతుకమ్మలు తలపై పెట్టుకొని, బతుకమ్మ ఘాటుకు ఊరేగింపుగా



చేరుకుని, అక్కడ సైతం బతుకమ్మలను పాటలు పాడి,ఆటలు ఆడి గౌరమ్మను పూజించి,నీటిలో నిమజ్జనం చేశారు.అనంతరం పసుపును ఒకరికొకరు పూసుకొని,నైవేద్యం సమర్పించారు. పెరుగన్నం, సజ్జముద్దలు,ఎండు కొబ్బరి అన్నం,పులిహోర,చపాతి ముద్దలు, బియ్యం, నువ్వులు, పల్లీలు,మొక్కజొన్న పొడుల ఫలారాలు అందరికీ పంచి పెట్టుకున్నారు.

### పల్లే,పట్టణంలో సందడే సందడి...

తెలంగాణలో ఉన్న అతి పెద్ద పండుగల్లో దసరా ఒకటి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా ప్రతి కుటుంబమూ పండుగను జరుపుకుంటారు. సోమవారం సద్దుల బతుకమ్మ, గురువారం విజయదశమి(దసరా) పండుగ సందర్భంగా పట్టణం,మండలంలో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు,బంగారు,వెండి ఆభరణాలు,వాహనాలు,ఎలక్ట్రానిక్,ఎలక్ట్రికల్ గృహోపకరణాల కొనుగోళ్లతో జిల్లాలోని ముఖ్యవ్యాపార ప్రాంతాలన్నీ రద్దీగా కనిపిస్తున్నాయి.పట్టణంతో పాటు చుట్టుపక్కల పట్టణాలలోని వ్యాపార ప్రాంతాలు జనంతో కిటకిటలాడుతున్నాయి.బంగారు ఆభరణాల సంస్థలు,వాహన సంస్థలు,అన్ లైన్ వ్యాపార సంస్థలు భారీగా పండుగ ఆఫర్లు ఇస్తుండటంతో అమ్మకాలు పెరిగాయి.మరోవైపు ఇళ్లలో పిండి వంటలు,సకినాలు,కారప్పూస, అరిసెల వంటి పిండి వంటలు తయారీలో కుటుంబాలల్లో పండుగ వాతావరణం నెలకొంది.దూరప్రాంతాల నుండి సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు స్వగ్రామానికి విచ్చేయడంతో పట్టణం, మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# సంకినేని బ్రదర్స్ నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి పట్టణంలో సద్దుల బతుకమ్మ ఉత్సవంలో సంకినేని బ్రదర్స్ వారి ఇంటిలో సద్దుల బతుకమ్మను పేర్చి కుటుంబ సభ్యులంతా వారి ఇంటి ముందు సంకినేని బ్రదర్స్ కుటుంబ సభ్యులు సందడి చేశారు. సద్దుల బతుకమ్మ ఘనంగా తొమ్మిది రోజులు ఆటపాటలతో జరుపుకొని ఈరోజు బతుకమ్మను చెరువులో వదిలివేసిన వారి కుటుంబ ఆడపడుచులు, సద్దుల బతుకమ్మకు దండం పెట్టి చెరువు లో వదిలిపెట్టిన మహిళలు, తెలంగాణ లో పెద్ద బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలియజేసిన సంకినేని కృష్ణారావు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సంకినేని రవీందర్రావు, సంకినేని వరుణ్ రావు, కుటుంబ సభ్యులు.

# తెలంగాణ మహిళా మణులకు పెద్ద పండుగ బతుకమ్మ

### తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధించే సంస్కృతి

### మహిళా సమాఖ్య సంఘం మండల అధ్యక్షురాలు, జిల్లా కార్యదర్శి గుండగాని జమున

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల కేంద్రంలో తూర్పు గూడెం గ్రామంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలు సంస్కృతి స్ఫూర్తినిచ్చేలా బతుకమ్మలు తంగేడు, గునుగు, బంతి చామంతి పూలతో బతుకమ్మను అలంకరణ చేసి పాటలు కోలాట నృత్యాలు ఉత్సాహ భరితంగా సద్దుల బతుకమ్మ పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మహిళా సమైక్య సంఘం మండల అధ్యక్షురాలు జిల్లా కార్యదర్శి గుండగాని జమున మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత సమైక్యతకు ప్రతీక, ఇది కేవలం పూల పండగ మాత్రమే కాదు మహిళల సాధికరితకు సమాజంలో వారి పాత్రకు ప్రతిక అని అన్నారు.పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి వనదేవతలు బ్రతుకు... అమ్మా... అని దీవించాలని.. ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు సూచకని బతకమ్మ ఆట పాటలు మన ఆత్మీయతను పరంపరులను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..

### సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గంలో రంగధాముని చెరువు (ఐడియల్) వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు అద్భుతంగా, వైభవంగా జరిగాయి. విద్యార్థినులు చేసిన సాంస్కృతి క కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఏమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఉత్సవ వాతావరణం తీసుకువచ్చారు. వందలాది మహిళలు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తెచ్చి సాంప్రదాయ గీతాల నడుమ ఆడిపాడారు. కార్పొరేటర్లు తమ తమ వార్డుల నుంచి మహిళలతో కలిసి వచ్చి బతుకమ్మ వేడుకల్లో చురుకుగా పాల్గొనడం విశేషం.. కూకట్ పల్లి బతుకమ్మ ప్రత్యేకత ఏంటంటే ఒక్కో కాలనీ నుంచి వందలాది బతుకమ్మలు ఒకేచోట చేరి పూల పరిమళాలతో ఆ ప్రాంగణం అంబరాన్ని అంటేలా అలంకరిస్తాయి. ఐక్యత, సాంస్కృతిక సంపద, మహిళా శక్తి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ సంబరాలు కూకట్ పల్లి పేరు ప్రతిష్టలను మరింత పెంచాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.



# టిఎన్జీవో హౌసింగ్ సొసైటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ వేడుకలను ప్రారంభించిన మారం జగదీశ్వర్

### మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన గడియారం శ్రీహరి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు సద్దుల బంగారు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల వేడుకలకు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై, బతుకమ్మ వేడుకలును ప్రారంభించారు. జిల్లాలోని టీఎన్జీవో మహిళ సభ్యులు తీరొక రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, హౌసింగ్ సొసైటీ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆటపాటలతో, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో ఆడి పాడారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ లోని మహిళ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ముందస్తు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణలో మహిళలు అందరూ పూలను పూజిస్తూ గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ మహిళా ఉద్యోగులు అందరికీ ముందస్తు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ సంద అశోక్, టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, మాజీ కార్యదర్శి పుప్పాల హనుమంతరావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సందీప్, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, టిఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా టిఎన్జీవో కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యురాలు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బండి సదానందం యాదవ్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలో లక్ష్మీ గణపతి దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గామాతను సోమవారం కాంగ్రెస్ నేత, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని కమిటీ సభ్యులకు రూ.5100లు విరాళం అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం

### తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ





**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించిన ఈకార్యక్రమం ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి డాక్టర్ బాబు మోహన్, ఆధ్యాత్మిక గురువు, న్యూమరాలజిస్ట్, ఆస్ట్రాలజిస్ట్ దైవాజ్ఞ శర్మ, నవల రచయిత, నటుడు సురేపల్లి విజయ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, ప్రత్యేక అతిథులుగా నవల రచయిత మాధురి ఇంగువ, కర్ణాటక సంగీత గురువు మాజీ మంత్రి చక్రావధామల ప్రసన్నలక్ష్మి, కూచిపూడి నృత్య గురువు షేర్లి మరియా ఫరాక్, దాసరోజు వెంకటరమణమూర్తి , అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు కౌలే జగన్నాథం, తూముల మణికోట రాజశేఖర్, రంగా ప్రసన్న కుమారి లు హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు కళా ప్రదర్శన నిర్వహించిన కళాకారులను, వివిధ రంగాలలో విశిష్ట కృషిచేసిన వారిని వివిధ పురస్కారాలతో గౌరవించి, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.అదేవిధంగా పలువురికి తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కళాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి మీ- మా జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం..

### ముఖ్య అతిథిగా ప్రముఖ సినిమా హీరోయిన్ రితికా నాయక్..

### అత్భుతమైన డిజైన్లతో అందరికి నచ్చేలా సరసమైన ధరలకు అందిస్తాం..

### నిర్వాహకులు మీ మా సుధాకర్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం కేపి.హెచ్.బి కాలనీ లో మిరాయ్ సినిమా హీరోయిన్ రితికా నాయక్ సందడి చేశారు. నేడు మీ మా జ్యువెలరీ కి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి షోరూంను కేపి.హెచ్.బి కాలనీ లోని 3వ ఫేజ్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెండు షోరూమ్స్ ఉండగా, తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరల లో వివిధ రకాల అత్భుతమైన డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేక వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రాముల తో చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత, నిర్వహణ కూడా సులభం అని నాలుగు తరాలు అయినా కూడా అలానే ఉంటాయి అని, వాటికి మా భరోసా అని వెల్లడించారు...




since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సిసి టివి పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23న నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్పిటిసి, 62 ఎంపిటిసి స్థానాలకు, అక్టోబర్ 27న నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 7 జెడ్పిటిసి, 67 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాలలో 114 సర్పంచ్, 996 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 5 మండలాలలో 102 సర్పంచ్, 868 వార్డు సభ్యులకు, మూడవ విడతలో 4 మండలాలలో 90 సర్పంచ్, 816 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తంగా జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు, 306 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన పట్టణానికి చెందిన తిరుపతి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన బొడ్డు భూమయ్య, పోశక్కల చిన్న కుమారుడు బొడ్డు తిరుపతి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2ఫలితాలలో ఏఎస్ఓ (జిఏడి) పోస్ట్ నకు ఎంపికయ్యారు. ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాల్లో తిరుపతి 77వ ర్యాంకు సాధించి, ఉద్యోగం సాధించడంతో అతని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి 2016లో సింగరేణిలో నిర్వహించిన జేఎంఈటి పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి, సింగరేణిలో కొన్ని రోజులు మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహించాడు. అనంతరం ఒకేసారి గ్రూప్ 2,3,4 పరీక్షలు రాయగా, ముందు ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో మంచి ఫలితం సాధించి, జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అనంతరం ప్రకటించిన గ్రూప్ 2,3 ఫలితాల్లో సైతం మంచి ర్యాంకు సాధించి రెండింట్లో ఎంపిక కావడం విశేషం. ప్రస్తుతం గ్రూప్ 2 ఫలితాలలో ఏఎస్ఓ(జిఏడి) ఉద్యోగానికి ఎంపికై, తెలంగాణ సెక్రటేరియట్ లో విధులు నిర్వహించబోతున్నాడు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిదర్శనం తిరుపతి అని పలువురు ఆయనను అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 17వ వార్డు అశోక్ రోడ్ కు చెందిన పాదం శ్రీలత, పూదరి శ్రీనివాస్ భార్యాభర్తల తాము ఇద్దరము దివ్యాంగులమని, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ప్లాస్టరింగ్ దశలో ఉందని, మున్సిపల్ జాబితాలో ఎల్ 1 లో ఉన్నామని, తమ పరిస్థితిని పరిశీలించి, ఇందిరమ్మ ఇల్లు వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసీపేట మండలం మల్కేపల్లి గ్రామానికి చెందిన కసాడి శ్రీనివాస్ 1993 వరకు తమ గ్రామం ఎస్సి రిజర్వుడ్ సర్పంచ్ గా పరిగణించబడిందని, 2001 లో కొందరి నిర్లక్ష్యం కారణంగా ఎస్టి రిజర్వుడ్ గా మార్చబడిందని, ప్రస్తుత ఎన్నికల నిర్వహణలో రిజర్వేషన్ మార్చగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన హరికిషన్ పాండే పట్టణంలోని యువ సంఘటన పాఠశాల సమీపంలో గల వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందని, ఎలాంటి ప్రమాదం జరగకముందే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన కె శ్రీనివాస్ తాను కొనుగోలు చేసిన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తి అక్రమంగా చొరబడి నిర్మాణం చేపడుతున్నాడని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పిన్న సాయితేజ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకోగా తిరస్కరించడం జరిగిందని, ఈ విషయమై దరఖాస్తును పునరుద్ధరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చీరలు పంపిణీ చేసిన మండల తహాశీల్దార్ సతీష్





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
దేవి శరవన్నవరాత్రుల మహోత్సవాన్ని పురస్కరించుకొని, మూల నక్షత్రం, తన కుమార్తె జన్మదినం సందర్భంగా నూతనంగా నియమితులైన మహిళ గ్రామపంచాయతీ అధికారులు (జిపిఓ)లకు సోమవారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో మండల తహాశీల్దార్ పి సతీష్ కుమార్ చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె దేవి నవరాత్రి మహోత్సవాల్లో మూల నక్షత్రమున జన్మించిందని, ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో మూల నక్షత్రం రోజున 9 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అదేవిధంగా తన కుమారుని జన్మదినమైన కార్తీక ఏకాదశి నాడు మూడు రోజులు చండీయాగం నిర్వహిస్తామన్నారు. దేవి శరవన్నవరాత్రుల్లో తన కుమార్తె జన్మదినం మూల నక్షత్రమున తహాశీల్దార్ కార్యాలయ పరిధిలో నూతనంగా జిపిఓ లుగా నియమితులైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ప్రజలందరిపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడు ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహాశీల్దార్ సంతోష్, ఆర్ఐ గణపతి రాథోడ్, తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల నాయనమైన డిమాండ్లను పరిష్కరించాలి

## బీసీ కమిషనర్ కు బహిరంగ లేఖ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు సోమవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీ ఫెడరేషన్లకు పాలక మండలి ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, చట్టం చేయాలన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయించాలని,కాంట్రాక్ట్ పారిశ్రామిక రంగంలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ, ఒక్కొక్క కార్పొరేషన్ కు 2వేల కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏ,బి,సి,డి గ్రూపులుగా వర్గీకరించాలని కోరారు. ఎంబిసి కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి, 5 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని,సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల కొరకు విడుదల చేసిన బడ్జెట్ ను పూర్తిగా వినియోగించాలన్నారు. రాష్ట్రంలో అనేక సంఘాలుగా బిసి ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలను నడుస్తున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ఏ ఒక్క డిమాండ్ పరిష్కరించిన పాపాన పోలేదని ఆరోపించారు. బీసీ కమిషన్ చైర్మన్ గా బిసి ల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్,సీనియర్ న్యాయవాది కర్రే లచ్చన్న,బిసి నాయకులు శాఖపూరి భీమ్సేన్, గజ్జల్లి వెంకన్న, అశోక్ వేముల, చెలిమెల అంజయ్య, ఆరెంధుల రాజేశం లు పాల్గొన్నారు.

# దసరా పండుగ సెలవును మార్చాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సింగరేణి యాజమాన్యం గాంధీ జయంతి, దసరా పండుగ (విజయదశమి) లకు అక్టోబర్ 2న ఒకేరోజు పేయిడ్ హాలిడే గా సోమవారం జీవో విడుదల చేసిందని, వెంటనే అక్టోబర్ 3కు దసరా పండుగ సెలవును మార్చాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ డిమాండ్ చేశారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని టిఎన్టియుసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గాంధీ జయంతిన వచ్చిన దసరా సెలవులు అక్టోబర్ 3కి మార్చాలని కోరారు. గాంధీ జయంతి రోజున జీవహింస చేయకూడదని, తెలంగాణలో ప్రజలందరూ దసరా పండుగను మద్యం, మాంసంతో ఘనంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా దసరా, గాంధీ జయంతి ఒకేరోజు కావడం వల్ల కార్మికులు గనులపై, కార్మిక కాలనీలో మైసమ్మ ఉత్సవాలు నిర్వహించుకోలేక పోతారని తెలిపారు. దసరా పండుగ తేదీని అక్టోబర్ 3న మార్చాలని, కోలిండియాలో దసరా పండుగ సెలవు మార్చారని గుర్తు చేశారు. సింగరేణి సీఎండి సైతం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు సింగరేణి సిఎండి, రాష్ట్ర ముఖ్యమంత్రి తో దసరా సెలవు మారుస్తూ ప్రకటన చేసే విధంగా ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు జి నారాయణ, ఓ జీవరత్నం, పి కొమురయ్య, మాదాసి గోపాల్, ఆర్ రాజయ్య,జి తిరుపతి, ఎండి సుభాన్ లు పాల్గొన్నారు.

# తాండూరు మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ ను వెంటనే నిర్మించాలని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తాండూర్ మండల తహాశీల్దార్ కార్యాలయంలో మండల తహాశీల్దార్ జ్యోత్స్న ను సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బానేష్ మాట్లాడుతూ, తాండూర్ ఐబి చౌరస్తాలో బస్టాండ్ లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతి కొన్ని సంవత్సరాల నుండి మండల కేంద్రంలోని ప్రజలు ప్రయాణం కోసం వేచి చూసేందుకు నిలువ నీడ లేక ఎదురుగా ఉన్న వ్యాపార సముదాయాలు, హోటల్ లు, రోడ్డు మీద కూర్చొని ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఐబి చౌరస్తా నుండి వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని, విద్యార్థులు, చిన్నపిల్లలు వర్షాకాలం కూర్చోవడానికి సైతం వసతులు లేవని ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థులు, ప్రజలు బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా సమీపన పబ్లిక్ సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని, సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు ముఖ్యంగా మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి, సిపిఐ తాండూరు మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, నీలాయపల్లి గ్రామ కార్యదర్శి ఎడ్ల గోపాల్, బోయపల్లి గ్రామ కార్యదర్శి ఎలిగేటి భీమేష్, చంద్రపల్లి గ్రామ కార్యదర్శి కొండు సాయికుమార్, మాదారం 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి కురిసింగ తిరుపతి, ఇష్టం పేట గ్రామ సహాయ కార్యదర్శి మీసాల సన్యాసి, తాండూరు గ్రామ కోశాధికారి కరవేనా కళ, నాయకులు పుప్పాల అంజయ్య, పులగం శంకర్, కమ్మరి చంద్రయ్య, గొల్ల భీమయ్య, నశీర్, వి సత్తయ్య లు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-09-2025


# యాదాద్రి రైతు బజార్ సూపరింటెండెంట్‌పై దాడి

- బోయిన్ పల్లి కూరగాయల రేట్లను భువనగిరి రైతు బజార్లో రాస్తుండగా పరుష పదజాలంతో దాడి
- మద్యం సేవించి దుర్భాషలాడుతూ రైతు బజార్‌లోనే డి.వెంకటేష్ దాడి
- విధులను ఆటంకపరుస్తూ రైతు బజార్ సూపరెండెంట్ అఫ్జల్ పై దాడి చేసిన షాప్ నెంబర్ 33 వెంకటేష్ పై పోలీసులకు ఫిర్యాదు చేయని జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ సెక్రటరీ
- భువనగిరి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సూపరింటెండెంట్
- పరామర్శించిన టిఎన్జీవో రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి
- ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ఉద్యోగుల సంఘాల నాయకులు
- ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామంటూ హామీ ఇచ్చిన నాయకులు, పరామర్శించిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని అతిపెద్ద రైతు బజార్‌లో ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ అఫ్జల్‌పై పట్టపగలే దాడి జరిగింది. షాప్ నెంబర్ 33కి చెందిన డి. వెంకటేష్ మద్యం మత్తులో దూషణలు చేస్తూ, అఫ్జల్ పై దాడి చేసి అతని రెండు ఫోన్లు లాక్కోడమే గాక అమానవీయ దూషణ పర్వం ఘటన కలకలం రేపుతుంది.

### దాడి సంఘటన రైతు బజార్ చరిత్రలోనే ప్ర ప్రథమం

అఫ్జల్ బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి వచ్చిన కూరగాయల ధరలను భువనగిరి రైతు బజార్ బోర్డుపై రాస్తుండగా వెంకటేష్ వెళ్లి పరుష పదజాలంతో దూషించి, దాడి చేశాడు. దీంతో అఫ్జల్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే వ్యాపారస్తులు అతన్ని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, తరువాత ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించారు.

### అధికారులు పోలీసులకు ఫిర్యాదు ఎందుకు చేయలేదు?

ఈ ఘటనపై జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రభుత్వ విధులను నిర్వహిస్తున్న ఉద్యోగిపై దాడి జరిగి కూడా కేసు నమోదు చేయకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఉద్యోగ సంఘాల ఆగ్రహం

సూపరింటెండెంట్ అఫ్జల్‌ను ఏరియా ఆసుపత్రిలో పరామర్శించిన టీఎన్జీవో రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దాడి చేసిన డి. వెంకటేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### దాడి వెనుక, హైదరాబాద్ నుండి కూరగాయలు తెచ్చే హెూల్ సేల్ వ్యాపారులదా?

షాప్ నెంబర్ 33ను గత కొంతకాలంగా మూసివేయడంతో, ఆ షాపులోని వస్తువులను ఇతరులకు కేటాయించేందుకు మార్కెట్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిణామంతో అసహనం చెందిన డి వెంకటేష్ మద్యం మత్తులో అఫ్జల్‌పై దాడి చేసినాడు.



# ఎడపల్లి పీహెచ్‌సీలో మెగా మెడికల్ క్యాంప్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డిఎంఇ, డిఎంహెచ్ఓ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం 1గంటల వరకు కొనసాగింది. ఈ మెగా క్యాంపులో జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, ఈఎన్‌టి, ఆప్తాల్మాలజీ, మరియు డెంటల్ స్పెషాలిటీలకు చెందిన 9 మంది నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి వద్దే ప్రత్యేక వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగా క్యాంపులో మొత్తం 264 మంది ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. వీరిలో 160 మంది మహిళలు, 60 మంది పురుషులు, 44 మంది పిల్లలు ఉన్నారు. ఇందులో ముఖ్యంగా, జ్వరం హైపర్‌టెన్షన్డ,యాబెటిస్ మెల్లిటస్,ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో చికిత్స పొందారు. ఛాతీ ఇన్‌ఫెక్షన్లు, కంటి సమస్యలు, దంత మరియు ఈఎన్‌టి సమస్యలకు కూడా నిపుణులు చికిత్స అందించారు. వైద్య పరీక్షలతో పాటు, శిబిరంలోనే ల్యాబ్, ఫార్మసీ, ఇంజెక్షన్లు, ఇన్‌పేషెంట్ సేవలు, అవసరమైన వారికి ఉన్నత స్థాయి చికిత్స కోసం రిఫెరల్ సేవలు కూడా అందించారు.. డిఎంఇ, డిఎంహెచ్ఓ కార్యాలయం నిర్వహించిన ఈ క్యాంపు ఎడపల్లి, పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ కుమార్ రెడ్డి, ఆయుర్వేదిక్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్. పి.సాత్విక, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.రాజు గౌడ్, డాక్టర్.ప్రియాంత్, డాక్టర్.సుహాస్,డాక్టర్. ఎస్. రాజేందర్ సైక్రియటిస్ట్, విశాల, సూపర్వైజర్లు దేవేందర్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో పాత్రికేయులకు బోనస్ కవర్ల పంపిణీ..!

### చర్చనీయాంశంగా మారిన ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి








నగదు కవర్

యాదాద్రి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. అయితే,జిల్లా భూగర్భ జలవనరుల శాఖ కార్యాలయంలో పాత్రికేయులకు బోనస్ కవర్ల (రూ. వెయ్యి) పంపిణీ కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా ఒక లిస్ట్ సిద్ధం చేసి, అందులో ఉన్న వారి పేర్లను చెక్ చేసుకుంటూ కవర్లు అందజేశారు. కవర్లు చేత పట్టుకుని నిల్చున్న అధికారిణి, మరో అధికారితో కలిసి పేర్లను సీరియల్ నంబర్లతో రౌండ్‌అప్ చేస్తూ పాత్రికేయులకు అందజేశారు. అయితే, లిస్ట్‌లో పేరు లేని వారికి కవర్లు ఇవ్వలేమని, అవసరమైతే ఉన్నతాధికారుల వద్ద అప్రూవల్ తీసుకోవాలని హితవు పలుకుతూ వెనక్కి పంపించారు. ఈ శాఖఆధ్వర్యంలో,కొండలు, గుట్టలు, భూగర్భ జలాల పరిరక్షణ, క్రషర్లు, మట్టి తరలింపు తదితర అంశాలు వస్తాయి. ఈ వ్యవహారం ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్న సమయంలో, సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం జరుగుతున్న సమయంలో చోటు చేసుకోవడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# శ్రీ దుర్గా మాత అమ్మవారి మండపం వద్ద భరతనాట్యం

### గౌడ సంఘం కౌండిన్య యుత్ ఆధ్వర్యంలో..

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి



దేవి శరన్నవరాత్రులను 21 వ వార్షికోత్సవం పురస్కరించుకొని నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గౌడ సంఘం కౌండిన్య యుత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హరిహర నాట్యమండలి చే ఆదివారం రాత్రి దుర్గామాత మండపం వద్ద భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు. అందులో మ్యాజిక్ షో ను కూడా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకోవడం ఒక్కొక్క సంవత్సరానికి ఒక్కొక్క విన్నూ తన కార్యక్రమాలతో నస్కల్ గ్రామ ప్రజల ఆశీస్సులతో గ్రామానికి యువతకు యువకులకు విద్యార్థిని విద్యార్థులకు ఆలోచింపజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున కౌండిన్య యూత్ సభ్యులను కొనియాడారు. ఈసారి నిర్వహించిన భరతనాట్యా ప్రదర్శనను ప్రజలను ఎంతో ఆకర్షింపజేసింది. ఎక్కడో కళా వేదికల పైన,శిల్పారామాలపైన, రవీంద్ర భారతి లాంటి వేదికల పైన, నిర్వహించే భరతనాట్యాన్ని మారుమూల గ్రామానికి అయినటువంటి నస్కల్ గ్రామానికి తీసుకువచ్చిన పగాల అనీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గాదేవి నవరాత్రుల లో భాగంగా ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజారి పంతులైన విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో సంస్కృతి సంప్రదాయాలు నేటి యువతకు తెలియజేయాలని ఉద్దేశంతో భరతనాట్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ సభ్యులు గౌడ సంఘం పెద్దమనుషులు గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు ప్రజలు పాల్గొన్నారు.

# పూలను పూజించే పండుగ బతుకమ్మ

### మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి




పూలను పూజించే పండుగ బతుకమ్మ అని మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ లో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో హన్మకొండలో సందడి చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక, ప్రకృతితో పాటు పూలను ప్రేమించే సంస్కృతి మనదని అన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలం గానుగపాడులో జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి సోమవారం పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవతామూర్తులు వద్ద కొబ్బరికాయ కొట్టి అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న పూల పండుగ బతుకమ్మను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని ఈ పండుగకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సబ్ ఇన్‌స్పెక్టర్, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# భువనగిరి లో నకిలీ నోట్ల కలకలం.

### చలామణి చేస్తున్న వ్యక్తి అరెస్ట్‌లిసైబర్ క్రైమ్ కేసు నమోదు

టైప్స్ ఆఫ్ వార్త: యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి జిల్లా కేంద్రంలో. నిఖిలీ నోట్ల చలమడి కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే పల్లెర్ల నాగేంద్రబాబు, కిలానగర్ లో మొబైల్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం 11:29 నిమిషాలకు అతని వద్దకు ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన దగ్గర 11 వేల రూపాయల నగదు ఉందని,తన బంధువులకు ఫోన్ పే చేయాలి అని రిక్వెస్ట్ చేయగా అట్టి మొబైల్ షాప్ ఓనర్ తన యొక్క ఫోన్ పే ద్వారా అతను చెప్పిన నెంబర్ కు ఫోన్ పే చేసినాడు.. తర్వాత అట్టి వ్యక్తి ఇచ్చినటువంటి 11,000 నగదును తీసుకున్నాడు . అ తర్వాత చెక్ చేయగా అవి నకిలీవని తెలిసింది .ఇట్టి నకిలీ నోట్లను,నిజమైన నోట్లు గా నమ్మపలికి మార్చినటువంటి వ్యక్తి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని భువనగిరి టౌన్ సిఐ రమేష్ దర్యాప్తు ప్రారంభించామని కేసు కూడా నమోదు చేశామని వివరించారు.. దసరా పండుగ సందర్భంగా అపరిచిత వ్యక్తుల నుండి దొంగ నోట్లు తీసుకొని మోసపోవద్దని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి నోట్లు,తీసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# నేటి నుంచి మహిళల ప్రపంచకప్

### బరిలో ఎనిమిది మేటి జట్లు

### ఆరంభ మ్యాచ్‌లో భారత్, శ్రీలంక ఢీ

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ నేటి నుంచి ఆరంభం కానుంది. ప్రపంచ మేటి ఎనిమిది జట్లు పోటీపడుతున్న మెగా టోర్నమెంట్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. నేడు గుహవటిలో ఆతిథ్య జట్లు భారత్, శ్రీలంక పోరుతో టోర్నమెంట్ ఆరంభం కానుంది. 1978, 1997, 2013లో మహిళల వన్డే వరల్డ్‌కప్‌కు వేదికగా నిలిచిన భారత్ నాల్గోసారి ఉమెన్స్ ప్రపంచకప్‌ను నిర్వహిస్తుంది. మహిళల వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వటం శ్రీలంకకు ఇదే ప్రథమం. 34 రోజుల పాటు 31 మ్యాచులు షెడ్యూల్ చేయగా.. అక్టోబర్ 29, 30న సెమీఫైనల్స్, నవంబర్ 2న ఫైనల్ జరుగుతుంది. పాకిస్తాన్ మ్యాచులు అన్నీ శ్రీలంకలోనే షెడ్యూల్ చేశారు. పాకిస్తాన్ సెమీస్‌కు చేరినా, ఫైనల్లో అడుగుపెట్టినా.. ఆ మ్యాచ్‌లు కొలంబోలో నిర్వహిస్తారు. ఆతిథ్య భారత్ సహా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, దక్షిణాఫ్రికాలు నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధించాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు అర్హత టోర్నమెంట్‌లో మెరిసి బెర్త్‌లు దక్కించుకున్నాయి. అర్హత టోర్నమెంట్‌లో తేలిపోయిన వెస్టిండీస్ ఈసారి ప్రపంచకప్ సమరానికి దూరమైంది. మహిళల ప్రపంచకప్ ఎన్నడూ పరుగుల వరద చూడలేదు. కానీ ఇటీవల మహిళల క్రికెట్‌లో నిలకడగా భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. భారత్, ఆస్ట్రేలియా వన్డేలో రికార్డులు బద్దలైన సంగతి తెలిసిందే. వన్డే వరల్డ్‌కప్‌లోనూ అదే జోరు కనిపించే అవకాశం కనిపిస్తోంది. టైటిల్ వేటలో భారత్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది. కానీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా ఇంగ్లాండ్‌లు భారత్‌కు సవాల్ విసిరేందుకు సిద్ధమవుతున్నాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు ఇతర జట్లతో తలపడనున్నాయి. టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ప్రపంచకప్ మ్యాచులు మధ్యాహ్నం 3 గంటలకు ఆరంభం అవుతాయి.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999